# తపన

'దయచేసి వినండి...గుంటూరు నుండి సికింద్రాబాద్ వెళ్లే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ మరికొద్ది నిమిషాలలో రెండవ నెంబర్ ప్లాట్ ఫారమ్‌పైకి వచ్చును! యువర్ అటెన్షన్ ప్లీజ్..."

ఎనౌన్సర్ ప్రకటనతో ప్లాట్ ఫ్లామ్ పై కలకలం మొదలైంది.


క్రిక్కిరిసిపోయిన ప్లాట్ ఫామ్ సీజన్ ఉద్యోగులతో...విద్యార్థులతో...స్పాట్ వాల్యుయేషన్‌కు వెళ్లే అధ్యాపకులతో... ప్రయాణీకులతో పెళ్లి పందిరిలా కళకళ లాడుతోంది.

రంగు రంగుల మాచింగ్ చీరలతో...చుడీదార్‌లతో...పంజాబీ డ్రెసెలతో...చేతుల్లో హాండ్ బాగ్‌లతో...పుస్తకాల బాగ్‌లతో...'కలర్ ఫుల్'గా వుంటే. ఆ రంగులను తమ కళ్లనిండా నింపుకోవాలనుకునే టకప్ చేసిన పాంట్‌లు, కాలేజీ షూలు ఉబలాట పడుతుంటే...వానిని చూచి నెరసీ నెరియని తలలు, పూర్తిగా నెరిసిన తలలు, బాధ్యతలతో బరువెక్కిన తలలు నిశ్శబ్దంగా ముసిముసినవ్వులు నవ్వుకుంటున్నాయి!

ఒక కాలేజీ నుండి స్పాట్ వాల్యుయేషన్‌కు బయలు దేరిన ముగ్గురం త్రిమూర్తులం - వేరు వేరు సబ్జెక్టులకు సంబంధించిన పేపర్‌లను వాల్యూ చేయడానికి ఉదయాన్నే గోల్కొండలో బయలుదేరి తిరిగి రాత్రి వచ్చేస్తుంటాం.

"అదిగో! గోల్కొండ వస్తోందని ఎనౌన్స్‌మెంట్ వినిపిస్తోంది". ఫిజిక్స్ పరమేశం అన్నాడు.

"ఇదిగో...వస్తోందని...అంటే...కనీసం పది నిమిషాలు పడుతుంది. అయినా మన దేశంలో టైమ్ మేనేజిమెంట్



తెలిస్తేగా? టైమ్ కిల్లింగ్ మాత్రమే తెలుసు. అందుకే దేశం యిలా తగలబడింది". కామర్స్ కామేశం టైమ్ విలువ గురించి వివరించాడు.

"నీకు తెలిసినంతగా టైమ్ మేనేజిమెంట్ తెలిసే మన రైల్వేలు ఏనాడో బాగుపడేవి. నీలాగా మూడు డాబా లతో ఆరుప్లాటులతో వర్ధిల్లేవి." ఉండబట్టలేక అన్నాను.

"మైడియర్ రామేశం! టైమ్ విలువ తెలుసుకుంటే టైమ్ యీజ్ మనీ. ఆడదాని హృదయంలోతు విలువ తెలుసు కోవడం ఎంతకష్టమో, టైమ్ విలువ తెలుసుకోవడం కూడా అంతే కష్టం! అది తెలుసుకున్ననాడు, తెలుసుకున్న వాడు, ఆడదాని హృదయానని గెలుచుకుంటాడు టైమ్‌ను సద్వినియోగ పరుచుకుంటాడు."

హావభావాలలో, సంభాషణలలో, చేష్టలలో ఎప్పుడూ ఆడవారిని స్మరించే మా కామర్స్ కామేశానికి అంతా పరమేశం స్పాంటేనియస్‌గా అనేశాడు.

"నువ్వు మాత్రం తక్కువా! ఓ వాకిలి నుండి ఇలా క్లాస్ రూమ్‌లోకి ప్రవేశించి మరో ద్వారం నుండి బయటకు వచ్చే వాడివి! క్లాస్ తీసుకోవాల్సి ఉంటే...ఎక్కడెక్కడో నక్కే వాడివి...పాదరసం లా జారిపోయేవాడివి కనుక... అందరూ నీకూ ఓ పేరు పెటారు. తెలియదేమో....'పాద రసాయన వేత్త' అని!" కామేశం వెంటనే తన అక్కసు వెళ్ల గక్కాడు.

"బాబూ!దరమం సెయ్యండి!"

యింతలో దీనాతి దీనమైన ఓ గొంతు మమ్మల్ని తనవైపు ఆకర్షించింది.

"ఛీ వెధవ ముష్టి వాళ్లు! వీళ్లకు పనేమీ లేదు..." పరమేశం విసుక్కున్నాడు.

"అడుక్కోవడం వీళ్లకు అలవాటయిపోయింది. పని చేయక సోమరి పోతులుండబట్టే...దేశం యిలా తగలడింది..." కామేశం మళ్లీ దేశ పరిస్థితులు దుయ్యబట్టాడు.

ధర్మం అడిగిన వ్యక్తివైపు చుద్దును గదా...పండు ముసలావిడ! కర్రపోటుతో కష్టంగా నడుస్తోంది. ఎండిపోయిన శరీరం...గాజు కళ్లల్లో ఎక్కడో కొన ఊపిరి కొట్టుమిట్టాడుతోంది.

'ఓ రూపాయిప్పించండి బాబూ! టీ నీళ్లు త్రాగయినా బ్రతుకు తాను..."ఆమె చేయి చాపింది.

జేబులు వెదికితే...రెండు రూపాయల బిళ్ల దొరికింది.

"యిలా అడుక్కుంటూ...బ్రతుకీడ్చుకుంటూ బ్రతక్కపోతే...ఏం?" కామేశం కస్సుమన్నాడు.



"ఊపిరి పోయేంత వరకూ బతకాలి గదా...నాయనా? అందుకే...యీ తపన!" మరొకరి దగ్గరకు వెళ్లిపోయింది.

"మైడియర్ కామేశం! దానం చేయడం మానవత్వం. ఉన్నదాట్లో కొద్దో...గొప్పో...దానం చేయమంటారు. పాత్రత ఎరిగి దానం చేయాలి. పని చేయని సోమరి పోతులకు దానం చేయడం పాపం. వయస్సు చెల్లింది... నేడో... రేపో... రాలి పోయేటట్లుగా! ఎవరూ లేని యిటువంటి అనాథకు దానం చేస్తే తప్పుకాదు. దానం చేయకుంటే...తప్పు. మనం యిచ్చే రూపాయో, అర్ధో వాళ్ల కడుపు నింపుతుంది. పార్టీల పేరుతో మనం ఎంత తగలెయ్యడం లేదు? వినోదాల పేరుతో ఎంత అనవసరంగా ఖర్చు చేయడంలేదు?"

మనసులో ఆవేదన వెళ్ల గ్రక్కకుండా ఉండలేకపోయాను.

పరోక్షంగా వాళ్లనే ఎద్దేవా చేస్తున్నానని యిద్దరూ మొహాలు అటు త్రిప్పుకున్నారు.

ఇంతలో దూరంగా గోల్కొండ ఎక్స్‌ప్రెస్ హారన్ వినిపించింది. బండి అవుట్ అయింది.

ప్లాట్ ఫామ్‌పై జన ప్రవాహంలో కదలిక మొదలైంది.

బండి ప్లాట్ ఫామ్‌పైకి వచ్చేసింది. అన్నీ త్రీటైర్ కంపార్ట్‌మెంట్‌లే!

చాలా మంది స్లీపర్‌లలో 'ఎక్కవచ్చా లేదా' అనే మీమాంసలో పడ్డారు. అన్నీ అవే కంపార్ట్‌మెంట్‌లే అయినపుడు ఎక్కక ఏం చేస్తారు? దారి యిరుకుగా ఉండడం చేత జనం నెమ్మదిగా బయటకు వస్తున్నారు. ఆ జనంలోకి నెట్టు కుంటూ వెళ్తేనే సీట్లు దొరుకుతాయి.

ఎక్కే ఆడవాళ్లు, దిగే ఆడవాళ్లు గుంపు లోకి కామేశం ఎప్పుడో జొరబడ్డాడు. పరమేశం నేప్‌కిన్‌తో కిటికీల దగ్గరకు పరిగెత్తాడు. ఏదో విధంగా సీటు రిజర్వ్ చేసుకోవాలని నేప్‌కిన్‌కు చోటు యివ్వగలి గాడు.

జనం పూర్తిగా ఎక్కకుండానే గార్డ్ విజిల్ వేశాడు. ఏదో విధంగా చివరి కంపార్ట్‌మెంట్ ఎక్కి ముందువైపు వొద్దును గదా! మొదటి మూడు బోగీల వద్ద పెద్దగా జనమే లేరు. మిగిలిన వాటి నిండా జనమే...జనం!

జనంతో బాటు నెమ్మదిగా ముందుకు జరుగుతూ ఎక్కడ వెదికినా సీటు దొరకలేదు. కామేశం ఆడవాళ్ల మధ్య ఓ సీటు సంపాదించాడు. నాప్‌కిన్ సాయంతో రామేశమూ సీటు సాధించాడు. వాళ్లను జరిపి మరీ యిబ్బంది పెట్టి శరీరాన్ని ఓ పక్క అనించే కంటే నిలబడడమే నయమనిపించింది.

భుజాన వ్రేలాడుతున్న బాగ్‌ను హుక్‌కు వ్రెళ్లాడదీసి కిటికీ దగ్గరకు వచ్చి హాయిగా గాలి పీల్చుకున్నాను. చల్లని గాలి శరీరాన్ని తాకు తుంటే ప్రాణం లేచి వచ్చినట్లయింది.

"కంపార్ట్‌మెంట్లన్నీ యింత 'రష్'గా వుంటే, మొదటి మూడు బోగీల్లో జనమే ఎక్కడం లేదు ఎందుకో." ఉండబట్టలేక అన్నాను.

మీకు తెలియదా మాస్టారూ! మొన్న జరిగిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్ యాక్సిడెంట్‌లో నుగ్గయి పోయినవి...మొదటి మూడు బోగీలే! అందులోని వాళ్లే ఎక్కువ మంది పోయారు. అందుకే అప్పటినుంచీ ప్రతీ రోజూ ఆ మూడు బోగీలలో జనమే ఎక్కడమే లేదు" ఓ ప్రయాణికుడు అన్నాడు.

నిజమేం అప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఉదయం పదిన్నర ప్రాంతంలో వరంగల్ స్టేషన్ 'ఔటర్'లో జరిగిన భయానకమైన రైలు ప్రమాదం!

మీకు తెలియదా మాస్టారూ! మొన్న జరిగిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్ యాక్సిడెంట్‌లో నుగ్గయి పోయినవి...మొదటి మూడు బోగీలే! అందులోని వాళ్లే ఎక్కువ మంది పోయారు. అందుకే అప్పటినుంచీ ప్రతీ రోజూ ఆ మూడు బోగీలలో జనమే ఎక్కడమే లేదు" ఓ ప్రయాణికుడు అన్నాడు. నిజమేం అప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఉదయం పదిన్నర ప్రాంతంలో వరంగల్ స్టేషన్ 'ఔటర్'లో జరిగిన భయానకమైన రైలు ప్రమాదం!

"నెక్కొండ దగ్గర యింజన్ బ్రేకులు ఫెయిల్ అయ్యాయట! వరంగల్ ఔటర్‌లోనే బ్రేకులు పడకపోవడంతో స్టేషన్‌లో ఆగకుండా ట్రెయిన్ వెళ్లిపోతుంటే ప్రయాణికులంతా హాహాకారాలు చేశారు. ఆ రోజు నేను అదే ట్రెయిన్‌లో ఉన్నాను. యిలా లాస్ట్ కంపార్ట్ మెంట్‌లో. "ప్రత్యక్ష సాక్షి ఒకరు ఆ కథనం వివరించారు.

"మరి వరంగల్ స్టేషన్‌కు యీ విషయమై డ్రైవర్ మెసేజ్ యివ్వవచ్చుగా?" కామేశానికి ధర్మసందేహమే వచ్చింది.

బ్రేకులు ఫెయిల్ అయ్యాయని తెలిసిన వెంటనే బండిని లూప్‌లైన్‌లోకి మళ్లించారట! ఆ లైన్ చివర యిసుక బస్తాలుండి ట్రైన్‌ను ఆపివేస్తుంది? అందుకే లూప్‌లైన్ లోకి మళ్లించి ఉంటారు!" పరమేశం సాలోచనగా అన్నాడు.

"ఆ లూప్‌లైన్‌లోకి వెళ్లిన ప్రయాణీకుల దురదృష్టమే మిటంటే, ఆ లైన్ చివర రోడ్ బ్రిడ్జి ఉంది. ట్రెయిన్ యిసుక బస్తాలు దాటి బ్రిడ్జి మీదుగా క్రిందకు దూకింది. ఫలితమే మొదటి మూడు బోగీలు ఒక దానితో ఒక టి ఢీకొని 'జామ్' అయిపోయాయి. వాటిలోని ప్రయాణీకుల ప్రాణాలు కొల్లగొట్టబడ్డాయి" మరో ప్రత్యక్ష సాక్షి కళ్లకు కట్టినట్లు వివరించాడు.

"పోనీ, మెయిన్ లైన్‌లోకి పంపిస్తే బావుండేదేమో" నేను సందేహం వ్యక్తం చేశాను.

"మీకు తెలియదు మాస్టారూ! అదే సమయంలో అదే మెయిన్ లైన్ మీదుగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ కాజీపేట నుండి వరంగల్ వస్తోంది. దాని మీదకు పంపిస్తే రెండు ట్రెయిన్‌లు ఢీ కొని, మరో ఘోరమైన ప్రమాదంగా మారి పోయేది!"

అదీ నిజమే అయివుండాలి!

ప్రమాదానికీ, యీ విధంగా త్రీటైర్ బోగీలతో ట్రెయిన్ నడపడానికి సంబంధమేమిటో?" కామేశానికి సందేహం వచ్చింది.

"లేకపోవడమేమిటి సారూ!" మరో సీజనర్ అందుకున్నాడు" ప్రమాదంపై ఎంక్వయిరీ పూర్తయ్యేంత వరకూ ఆ బోగీలు లూప్‌లైన్‌లో ఉంటాయి. అందుకే ఓ రోజు మామూలు బోగీలతో, మరో రోజు త్రీటైర్ బోగీలతో గోల్కొండ నడుస్తుంది. చూడండి! రేపు మామూలు బోగీలతోనే ట్రెయిన్ వస్తుంది."

క్రమంగా కంపార్ట్‌మెంట్‌లో నిశ్శబ్దం అలముకుంది. యాక్సిడెంట్ తాలుకు దృశ్యాలు పేపర్‌లో వచ్చినవీ, టీవీలో కనిపించినవీ, అందరి కళ్ల ముందు కదలనారంభించాయి. కంపార్ట్‌మెంట్ బయటకు వ్రేళ్లాడుతూ కనిపించిన స్త్రీ దేహం, కిటికీలోంచి సహాయం కోసం బయటకు దైన్యంగా చూచిన ఓ పురుషుడి ముఖం, ఇంకా సజీవంగా కదులుతున్నట్లనిపిస్తూనే ఉంది.

బ్రిడ్జి క్రిందుగా రోడ్డుపైకి దూకిన యీ ఇంజన్ క్రింద అప్పచ్చిలా అణగిపోయిన ఓ ఆటో, ఓ స్కూటర్, ఓ లూనాల క్రింద ఎందరున్నారో! భగవంతుడికే తెలియాలి!

బండి డోర్నకల్ నుండి బయలుదేరింది. అప్పటికి కొంతమంది జనం దిగిపోయారు. బండి కొద్దిగా ఖాళీ అయింది. కొద్ది క్షణాలు గార్లలో ఆగింది. చాలా మంది సీజనర్‌లు దిగిపోయారు. నాకు మా వాళ్ల దగ్గర కూర్చోడానికి సీటు దొరికింది. ఫ్రీగా కూర్చునే అవకాశమొచ్చింది.

ఇంతలో మేమున్న బెర్త్‌లవైపు పరిగెత్తుకుంటూ ఓ విద్యార్థిని వచ్చింది. చేతిలో పుస్తకాలు, టిఫిన్ కారియర్‌తో బాగ్ లేనట్లుంది పరిగెత్తుకుంటూ రావడంతో టిఫిన్ కారియర్ కంపార్ట్‌మెంట్‌లో పడిపోయింది. రెండు గిన్నెల నుండి పప్పు, కూరలు కలిపిన అన్నం, పెరుగు అన్నం అంతా కంపార్ట్‌మెంట్ నేల పాలయింది.

ఆ అమ్మాయి మా వైపూ, అన్నం వైపూ చూస్తు ఖాళీ గిన్నెలను కారియర్‌లోకి సర్దుకుంది. చుట్టూవున్న ప్రయాణీకులవైపూ, అన్నం ముద్దలనూ, మార్చి మార్చి చూస్తోంది. ''పాపం! అన్నం అంతా నేల పాలయ్యిందే!" ఒకరు సానుభూతి చూపించారు.

''ఆ అమ్మాయికి తినే యోగం లేదు..."

''మెనీ ఎ స్లిప్ బిట్వీన్ కప్ అండ్ లిప్.." కామేశం కొటేషన్ విసిరాడు. ''అంటే...ఏమిటి మాష్టారు?" ఎవరో అడిగారు.

''అంటేనా...'లిప్' అంటే పెదవీ కప్ అంటే కప్పు! కప్‌ను నోటి కందించుకునే సమయంలో..పెదవి వరకు వచ్చి. ఒలికి పోవడాన్ని 'స్లిప్' అంటారు. దానినే మనం 'తినే యోగం' అంటాం" పరమేశం వెంటనే వివరణ ఇచ్చేశాడు. ఆ అమ్మాయి అన్నం వైపే చూస్తోంది! ''ముచ్చటగా మూడు ముద్దలు! పప్పు కలిపిన అన్నం ఒక ముద్ద, కూరలు కలిపిన అన్నం ఒక ముద్ద, పెరుగు అన్నం ఓ పెద్దముద్ద జాగ్రత్తగా పైపై అన్నం తీసేస్తే ఒకరి ఆకలి తీరుతుంది..."

''నువ్వేం తింటావు పాపా? అన్నం అంతా పారేసుకున్నావుగదా!" నేను అడిగాను. ''మా జూనియర్ కాలేజీలో కాంటీన్ వుంది అంకుల్! ఈ పూట 'పాకెట్ మనీ'తో అక్కడ ఏదో ఒకటి తింటాను".

అయినా, ఆ అమ్మాయి దృష్టి అంతా నేల పాలైన అన్నం మీదే ఉంది. ప్రయాణీకులు నెమ్మదిగా తిరగడం మొదలు పెట్టారు.

''బాబూ! చూచుకోండి! దారిలో అన్నం వుంది. .తొక్కకండి..." అటువైపుగా కూర్చున్న ఓ స్త్రీ హెచ్చరించింది. ''చూచుకోండి బాబూ! అన్నం తొక్కకుండా వెళ్లండి!" నేను హెచ్చరించాను.

''అన్నం పరబ్రహ్మ స్వరూపం!" పరమేశం అన్నాడు.

''అన్నాన్ని తొక్కకుండా వెళ్లండి... "కామేశం కూడా అసంకల్పితంగా అనేశాడు. 'నేనయితే నిశ్చయించుకున్నాను... 'అన్నాన్ని తొక్కకుండా చూడాలి! దాన్ని జాగ్రత్తగా ఎత్తివేయించేలా చేయాలి!'

''ధర్మం బాబూ! ధర్మం." ఇంతలో ఓ గ్రుడ్డి వాడు, అతన్ని నడిపించే ఓ కుండివాడు... అటువైపుగా... అడుక్కుంటూ వచ్చారు.

''ఓరేయ్! ఇక్కడ అన్నం వుందిరా! తొక్కకుండా పదరా!"

కుంటివాడు గుడ్డి వాడిని జాగ్రత్తగా దాటించాడు.

''వాళ్లకూ నేల పాలయిన అన్నం అక్కరలేదు! అయినా...ఏదో విధంగా ఆ అన్నం ఎత్తి అవతల పారవే యించాలి!"

మోహబూబాద్ స్టేషన్ వచ్చింది. ఆ అమ్మాయి ఖాళీ కారియర్‌తో దిగిపోయింది. మళ్లీ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణీకుల ప్రవాహం! ఈసారి అన్నాన్ని కాపాడడం కష్టమేమో అనిపించింది. ఇంతలో ఆపద్బాంధవుడిలా ఓ కుర్రాడు కనిపించాడు. వాడు చొక్కా విప్పి కంపార్ట్‌మెంట్ తుడవడం ప్రారంభించాడు. ''ఓరేయ్! అబ్బాయ్! యిలా...రా!" వాడిని కేకవేశాడు. ''ఏటి సారూ! వాడు దగ్గరకు వచ్చాడు. ''రెండు రూపాయలిస్తాను! జాగ్రత్తగా అన్నం ఎత్తి పారవేస్తావురా!" ఆశ చూపాను. వాడు అన్నం వైపు చూశాడు. ముచ్చటగా మూడు ముద్దల అన్నం...ముద్దలు గొలిపే అన్నం...ఆకలి తీర్చే అన్నం.

''ఒక ప్లాస్టిక్ సంచీ వుంటే...యిస్తారా...సారూ!" వాడు అడిగాడు. ఎత్తిపారవేయడానికి అడిగాగనుకొని బాక్ పాకెట్‌లో వున్న కారీబాగ్ తీసిచ్చా. వాడు చెక్కు చెదరకుండా ఉన్న అన్నం ముద్దల్ని జాగ్రత్తగా తీస్తున్నాడు...కారీ బాగ్‌లో వేస్తున్నాడు.

''బాగ్" ను బయట పారేయరా బాబూ!" వాడిని కామేశం హెచ్చరించాడు.

''లేదు సారు! తింటా! రెండు రోజులయింది...అన్నం తిని!" దీనంగా అన్నాడు. వాడిని పరిశీలనగా చూచాను. లోతుకు పోయిన కళ్లు...వీపుకు అంటుకుపోయిన పొట్ట...చేతిలో మట్టి కొట్టుకు పోయిన షర్ట్..షుమారు పన్నేం డేళ్లుంటాయి!

''అన్నం యీ రోజుకు సరిపోతుంది గదరా!" పరమేశం అన్నాడు. ''ఎలా సరిపోద్ది సారూ! నా అయ్యా, అమ్మా...యిద్దరూ గుడ్డోళ్లు! ఆళ్లు వరంగల్ టేషన్ బయట అడుక్కుం టారు. ఆళ్లూ తినాలి. నేను తినాల ఓపూటకు సరి పోద్దేమో!

''అన్నం జాగ్రత్తగా తీయగా మిగిలిన మెతుకుల్ని గుడ్డతో తుడిచేశాడు. కారీ బాగ్ పట్టుకుని చేయిచాచాడు. నేను రెండు రూపాయలిచ్చాను. వాడి జాలి గాథ విని. తలో అర్థో...రూపాయో... వాడికిచ్చారు. వాడికీ రెండు రోజుల గ్రాసం వచ్చేసింది. మరోక కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లాడు. వరంగల్ స్టేషన్ వచ్చేసింది. వాడు గబగబా దిగి రైల్వే ట్రాక్‌లు దాటుకుంటూ స్టేషన్ బయటకు పరిగెత్తాడు. మేం దిగాల్సింది కాజీపేట్‌లో!

"అన్నం యీ రోజుకు సరిపోతుంది గదరా!" పరమేశం అన్నాడు. "ఎలా సరిపోద్ది సారూ! నా అయ్యా, అమ్మా...యిద్దరూ గుడ్డోళ్లు! ఆళ్లు వరంగల్ టేషన్ బయట అడుక్కుంటారు. ఆళ్లూ తినాలి, నేను తినాల ఓపూటకు సరి పోద్దేమో! "అన్నం జాగ్రత్తగా తీయగా మిగిలిన మెతుకుల్ని గుడ్డతో తుడిచేశాడు. కారీ బాగ్ పట్టుకుని చేయిచాచాడు. నేను రెండు రూపాయలిచ్చాను. వాడి జాలి గాథ విని. తలో అర్థో...రూపాయో... వాడికిచ్చారు.

అక్కడ ఔటర్‌లోనే యాక్సిడెంట్ జరిగింది. దూరంగా రెండు కంపార్ట్‌మెంట్‌లు జామ్ అయిన దృశ్యం కనిపిస్తోంది. అందరూ ఎడమవైపు కిటికీల వైపు చేరిపోయారు.బ్రిడ్జి దగ్గరకు వచ్చేశాం! పల్టీలు కొట్టిన మూడు బోగీలు కనిపిస్తున్నాయి. మూడో కంపార్ట్‌మెంట్ నేలకు ఆనింది. ఇంజన్ ఎత్తి వేశారు. బ్రిడ్జి క్రింద అప్పచ్చిలా అణిగిపోయిన ఆటో...స్కూటర్. లూనాలు దర్శనమిస్తూనే వున్నాయి. మనుషులు నుగ్గయిపోయిన కమురు కంపు యింకా ముక్కు పుటాలకు సోకుతూనే ఉంది. బ్రిడ్జి క్రిందకు చూద్దుము కదా, శాపం పెట్టినట్లు కర్ఫ్యూ విధించినట్లు, బ్రిడ్జికి అటువైపు-ఇటువైపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రెయిన్ పూర్తిగా బ్రిడ్జి మీద నుండి పోయిన తరువాతగానీ ట్రాఫిక్ కదలలేదు. ''చూడరా! రామేశం. ట్రాఫిక్ ఎలా ఆగిపోయిందో! బ్రిడ్జి క్రింద నుండి పోతే తాముకూడా ఆటోలో అయిపోతామని భయం." కామేశం అన్నాడు.

నీకు లేదూ...భయం! బ్రతకాలనే తపన! ఎప్పుడూ ఉదయం ఎనిమిదింటికి గానీ లేవని వాడివి, ఎనిమిదికల్లా రెడీ అయి స్టేషన్‌కు రావడం లేదా!" పరమేశం అన్నాడు.

నిజమే! ఎవరికైనా ప్రాణమంటే తీపే! బ్రతకాలనే తపన!

కాటికి కాళ్లు చాపుకున్న ఆ ముసలామె అడుక్కుంటున్నదీ...బ్రతకాలనే తపనతోనే!

కంపార్ట్ మెంటులు తుడిచే కుర్రవాడూ నేలపాలయిన అన్నం ఎత్తుకున్నదీ...బ్రతకడానికే!

తన తల్లి దండ్రుల్ని బ్రతికించడానికే! బ్రిడ్జికి యిరువైపులా ఆగిపోయిన జనానికి ఉన్నదీ...బ్రతకాలనే తపన!

బ్రిడ్జి క్రింద ఆగిన ఆటో, స్కూటర్, లూనాలోని వాళ్లు క్షణకాలం ఊహించగలిగారా...అరక్షణంలో అంతర్థానమై పోతామని...! ఆనవాలు కూడా దొరకని స్థితికి చేరుకుంటామని!

ఎప్పుడో చదివిన అద్భుతమైన మినీ కవిత జ్ఞాపకమొచ్చింది.

''కన్ను తెరిస్తే జననం
కన్ను మూస్తే మరణం
రెప్ప పాటే గదా...జీవితం'

ఇంతలో కంపార్ట్‌మెంట్ చివర నుండి దేకుంటూ వస్తున్నాడు ఓ అభాగ్యుడు...మేం కూర్చున్న వైపు...

'బాబూ...దరమం సెయ్యండి...' అంటూ!

- సూర్య ప్రసాదరావు